## లింగాపురం గ్రామ కన్వీనర్‌గా భిక్షపతి నియామకం



గ్రామ కన్వీనర్‌కు నియామక పత్రాన్ని అందజేస్తున్న క్లస్టర్ ఇన్‌చార్జి వెంకన్న

చెన్నారావుపేట, అక్టోబర్ 11: మండలంలోని లింగాపురం గ్రామంలో బీఆర్‌ఎస్ కన్వీనర్‌గా వీ భిక్షపతిని నియమించినట్లు మండల సీనియర్ నాయకులు, లింగాపురం క్లస్టర్ ఇన్‌చార్జి బాల్నె వెంకన్న తెలిపారు. గురువారం ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి ఆదేశాల మేరకు.. వేల్పుల భిక్షపతికి నియామక పత్రాన్ని అందజేశారు. అలాగే కో కన్వీనర్లుగా బొడ్డుపల్లి కుమారస్వామి, నామొజు భాస్కర్, అజ్మీరా మోహన్, రంజిత్‌ను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ కో ఆప్షన్ సభ్యులు రఫీ, పార్టీ మండల ప్రధాన కార్యదర్శి నామిండ్ల నరేశ్, మహిళా విభాగం అధ్యక్షురాలు రాజుల పాటి ఉమా అశోక్, ఎంపీటీసీ తప్పెట రాజేందర్, ఉప సర్పంచ్ వేములపల్లి రాజ్‌కుమార్, కుమారస్వామి, శంకర్‌లింగం, కట్టయ్య తదితరులు పాల్గొన్నారు.

## 'అభినందన సభను జయప్రదం చేయాలి'

చెన్నారావుపేట, అక్టోబర్ 11 : నర్సంపేట మార్కెట్ కమిటీ చైర్మన్‌గా నియామకమైన పొన్నం మొగిలికి నేడు నిర్వహించనున్న అభినందన సభను జయప్రదం చేయాలని చెన్నారావుపేట ముదిరాజ్ మహాసభ అధ్యక్షుడు హంస విజయరామరాజు కోరారు. గురువారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడతూ జిల్లాలో అత్యంత ప్రతిష్ఠాత్మకమైన నర్సంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా ముదిరాజ్ ముద్దు బిడ్డ అయిన పొన్నం మొగిలిని ఎంపిక చేయడంపై యావత్ ముదిరాజ్‌లు హర్షం వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు. శుక్రవారం మండలంలోని మాదన్నపేట రోడ్డు ముదిరాజ్ సంఘం పెద్దమ్మ గుడి ప్రాగంణంలో డివిజన్ అధ్యక్షుడు జినుకుల కొమ్మాలు ఆధ్వర్యంలో అభినందన సభ నిర్వహించనున్నారని తెలిపారు. ఈ సభకు ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు, శాసన మండలి డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాశ్ ముదిరాజ్, ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి హాజరు కానున్నట్లు తెలిపారు. ఈ సమావేశానికి ముదిరాజ్‌లు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని

## దేశం కోసం పోరాడిన సైనికులు..

నర్సంపేట, అక్టోబర్ 12 : దేశంలో కోసం సైనికులు పోరాడుతున్నారని కాకతీయ విశ్వవిద్యాలయం జాతీయ సేవా పథకం సమన్వయ కర్త డాక్టర్ ఈసం నారాయణ అన్నారు. గురువారం నర్సంపేటలోని సిద్దార్థ డిగ్రీ, పీజీ కళాశాలలో జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో మేరీ మట్టి– మేరా దేశ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. కాగా, ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఎంతో మంది సైనికులు వీరమణం పొంది ఈ మట్టిలో కలిసి పోయారన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ గోగుల ప్రభాకర్‌రెడ్డి, ఎన్ఎస్ఎస్ ప్రొగ్రాం ఆఫీసర్ అశోక్, పీడీ రమేశ్ పాల్గొన్నారు.

## ఆర్టీసీ చైర్మన్‌ను కలిసిన బీఆర్‌ఎస్ నాయకులు



యాదగిరిరెడ్డికి శుభాకాంక్షలు తెలుపుతున్న రవీందర్

కరీమాబాద్, అక్టోబర్ 12 : ఇటీవలే తెలంగాణ ఆర్టీసీ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డిని శంబునిపేట విశ్వనాథకాలనీ అధ్యక్షులు, వరంగల్ జిల్లా బీఆర్‌ఎస్ నాయకుడు కర్నె రవీందర్ ఆధ్వర్యంలో పలువురు తూర్పు నియోజకవర్గ బీఆర్‌ఎస్ నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజా రవాణా వ్యవస్థలో విస్తృత సేవలు అందిస్తున్న ఆర్టీసీ బలోపేతానికి కృషి చేయాలని కోరారు. వరంగల్ తూర్పు నియోజకవర్గం బీఆర్‌ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# ఎన్నికల నియమాలను అతిక్రమిస్తే చర్యలు

### దుగ్గొండి రూరల్ సీఐ కిషన్



దుగ్గొండి పీఎస్‌లో బెల్ట్‌షాపు యజమానులతో మాట్లాడుతున్న సీఐ కిషన్

దుగ్గొండి, అక్టోబర్ : ఎన్నికల నియమాలను అతిక్రమిస్తే చర్యలు తప్పవని దుగ్గొండి రూరల్ సీఐ పు ల్యాల కిషన్ హెచ్చరించారు. గురువారం దుగ్గొండి పోలీ స్టేషన్‌లో మండలం పరిధిలోని వివిధ గ్రామాల్లో బెల్ట్ షాపులు నిర్వహిస్తున్న వారిని దుగ్గొండి పోలీస్ ఆధ్వర్యంలో కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి దుగ్గొండి రూరల్ సీఐ పుల్యాల కిషన్ హాజరై మాట్లాడారు. ఎన్నికల దృష్ట్యా ప్రతి ఒక్కరూ శాంతి భద్రతలకు విఘాతం కలిగించేలా చర్యలు మానుకోవాలన్నారు. బెల్ట్‌సాపుల ముందు రాత్రి వేళలో మందు విక్రయించకూడదన్నారు. అనంతరం బెల్ట్‌షాపుల నిర్వాహకులను దుగ్గొండి తహసీల్దార్ రవిచంద్రారెడ్డి ముందు బైండోవర్ చేసి, సొంత పూచికత్తుపై వదిలేశారు. దుగ్గొండి ఎస్సై పరమేశ్వర్, పోలీస్ సిబ్బంది, బెల్ట్‌షాపు నిర్వాహకులు పాల్గొన్నారు.



నర్సంపేట రూరల్: వాహనాలను తనిఖీ చేస్తున్న పోలీసులు

**ముమ్మరంగా వాహనాల తనిఖీలు**

నర్సంపేట రూరల్: ఎన్నికల కోడ్ నేపథ్యంలో అధికారులు, పోలీసులు ముమ్మర తనిఖీలు చేపట్టారు. మండలంలోని మహేశ్వరం గ్రామ శివారు నర్సంపేట–వరంగల్ ప్రధాన రహదారిలో పోలీసులు చెక్ పోస్టును ఏర్పాటు చేశారు. వచ్చిపోయే అన్ని రకాల వాహనాలను పోలీసులు తనిఖీలు నిర్వహించారు. గురువారం వరంగల్ నుంచి నర్సంపేట వైపు వెళ్తున్న ములుగు ఎమ్మెల్యే సీతక్క వాహనాన్ని స్థానిక పోలీసులు ఆపి తనిఖీలు నిర్వహించారు. తనిఖీలో భాగంగా ఎమ్మెల్యే సీతక్క పోలీసులకు సహకరించారు. ఎస్సైలు రాంచరణ్, మహేందర్ ఎమ్మెల్యే వాహనాన్ని తనిఖీ చేశారు. అదేవిధంగా బస్సులు, లారీలు, జీపులు, కార్లను పోలీసులు విస్తృత తనిఖీలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో బతుకమ్మ సంబురాలు



పోచమ్మమైదాన్ : బతుకమ్మ ఆడతున్న చిన్నారులు

పోచమ్మమైదాన్, అక్టోబర్ 12 : వరంగల్ ఎల్‌బీనగర్‌లోని ప్రభుత్వ చార్‌బౌళి పాఠశాల ఆవరణలో గురువారం బతుకమ్మ సంబురాలను నిర్వహించారు. విద్యార్థులకు పరీక్షలు పూర్తి కావడంతో పాటు దసరా సెలవులు శుక్రవారం నుంచి ప్రకటించడంతో విద్యార్థునులు ఆటపాటల్లో మునిగారు. శనివారం ఎంగిలి పువ్వు బతుకమ్మ పండుగ ఉండడంతో రెండు రోజుల ముందే విద్యార్థునులు బతుకమ్మలు తయారు చేసుకుని వచ్చి, పాఠశాలలో బతుకమ్మ పాటలు పాడుతూ సంతోషాన్ని పంచుకున్నారు. అలాగే విద్యార్థులు సైతం డ్యాన్స్‌లు చేస్తూ ఆనందం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పాఠశాల ఇన్‌చార్జి హెడ్‌మాస్టర్ నర్సింగరావు, ఉపాధ్యాయులు కవిత, నీరజ, లక్ష్మి, స్వప్న, సుకన్య పాల్గొన్నారు.

**పాఠశాలల్లో ముందస్తుగా బతుకమ్మ వేడుకలు**

చెన్నారావుపేట: మండంలోని పలు ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో ముందస్తు బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. శుక్రవారం నుంచి పాఠశాలలకు సెలవులు కావడంతో పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు గురువారం బతుకమ్మ పండుగను నిర్వహించారు. విద్యార్థులు రకరకాల పూలను తెచ్చి బతుకమ్మలను అందంగా అలంకరించి నృత్యాలు చేస్తూ సందడి చేశారు. బతుకమ్మ పాటలు పాడుతూ కోలాటం ఆడారు. బతుకమ్మలను అందంగా పేర్చిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. అనంతరం రావణ వధ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉప్పరపల్లి హెచ్‌ఎం జయ, సిద్దార్థ ప్రిన్సిపాల్ కరుణాకర్‌రెడ్డి, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.



చెన్నారావుపేట : ప్రభుత్వ పాఠశాలలో ..

## మహేశ్వరంలో బీఆర్‌ఎస్ గ్రామ పార్టీ కార్యాలయం ప్రారంభం

నర్సంపేట రూరల్, అక్టోబర్12 : మండలంలోని మహేశ్వరం గ్రామంలో గురువారం బీఆర్‌ఎస్ గ్రామ పార్టీ కార్యాలయాన్ని క్లస్టర్ ఇన్‌చార్జి మోతె పద్మనాభరెడ్డి, ఆర్ఎస్ఎస్ మండల కన్వీనర్ మోతె జయపాల్‌రెడ్డి, బీఆర్‌ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు చేరాల గోవర్ధన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా బీఆర్‌ఎస్ గ్రామ పార్టీ కార్యాలయం ఎదుట కొబ్బరికాయలు కొట్టి ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ బీఆర్‌ఎస్‌తోనే రాష్ట్రం అభివృద్ధి సాధ్యమన్నారు. సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో అన్ని వర్గాల వారికి అభివృద్ధి, సంక్షేమ పథకాలు అందాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ గ్రామ పార్టీ నాయకులు పిన్నింటి దేవేందర్‌రెడ్డి, ఆంగోత్ సుధాకర్‌లాల్, మచ్చిక రాజుగౌడ్, బీ భాస్కర్, దేవేందర్‌రెడ్డి, ఎం ఐలయ్య, రాజు, రమేశ్, సాంబయ్య తదితరులున్నారు.



పార్టీ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న క్లస్టర్ ఇన్‌చార్జి పద్మనాభరెడ్డి

# క్రమశిక్షణతోనే ఆర్థికాభివృద్ధి సాధ్యం

నెక్కొండ, అక్టోబర్ 12: ఆర్థిక క్రమశిక్షణతోనే కు టుంబం ఆర్థికంగా ఎదగడం సాధ్యమవుతుందని యూనియన్ బ్యాంక్, ఏపీజీవీబీ ఆర్‌వో ఎఫ్ఎల్‌సీ కౌన్సిలర్లు భాస్కరాచారి, ప్రేమ్‌కుమార్ సూచించారు. నెక్కొండలో శ్రీధరణి స్వచ్ఛంద సంస్థ చైర్మన్ కే శోభారాణి ఆధ్వర్యంలో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వా రి డీఈఏ ఫండ్ స్కీం ద్వారా స్థానిక స్వయం సహాయక సంఘాల మహిళలకు, రైతులకు, యువతకు గురువారం ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్స్ మాట్లాడుతూ సామాజిక భద్రత పథకాలైన ప్రధాన మంత్రి సురక్షా బీమాయోజన, ప్రధాన మంత్రి జీవనజ్యోతి బీమా, అటల్ పెన్షన్ పథకాలను బ్యాంక్ ఖా తాదారులు వినియోగించుకోవాలని సూచించారు. బ్యాంక్ నుంచి రుణాలు పొందాలంటే అందరూ సరై న సిబిల్ స్కోర్ కలిగి ఉండాలన్నారు. సైబర్ నేరాలపై ఖాతాదారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎస్‌బీఐ ఫీల్డ్ అధికారి రఘు మాట్లాడుతూ ఆర్థిక క్రమశిక్షణపై అందరూ అవగాహనను పెంచుకోవాలన్నారు. సంఘం ప్రతినిధి ఈదునూరి రమేశ్, స్వయం సహాయ సంఘాల మహిళల ప్రతినిధులు నాగజ్యోతి, సరోజన, సాకమ్మ,జ్యోతి, సునిత, రాజేశ్వరీ, రైతులు యాకూబ్, వెంకన్న, సంజీవ, సుధాకర్, సురేశ్, సంస్థ సిబ్బంది స్వప్న, గణేశ్, ప్రణిత్, కళాకారులు శ్రీశైలం, రవీందర్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న యూనియన్ బ్యాంక్ కౌన్సిలర్ భాస్కరాచారి

## పీఆర్టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఏకగ్రీవ ఎన్నిక

గిర్మాజీపేట, అక్టోబర్ 12 : పీఆర్టీయూ రాష్ట్ర అధ్యక్షుడు పింగిళి శ్రీపాల్‌రెడ్డి సమక్షంలో జిల్లాలోని 13 మండలాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులతో పీఆర్టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎండీ అబ్దుల్‌గఫార్‌ను ఏకగ్రీవంగా ఎంపిక చేసినట్లు పీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడు ఈదునూరి రవీందర్‌రెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు శ్రీపాల్‌రెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయులకు హెల్త్‌స్కీం అమలుకు సంబంధించిన ఉత్తర్వులు అందించిన సీఎం కేసీఆర్‌కు ఉపాధ్యాయులందరి తరుపున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ పూల రవీందర్, మాజీ పీఆర్టీయూ జిల్లా బాధ్యులు ఉమామహేశ్వరరావు, ఉపేందర్‌రెడ్డి, నందూరి వెంకట్రామరాజు, సామల పట్టాభి, మందల తిరుపతిరెడ్డి, పలిత శ్రీహరి పాల్గొన్నారు.